సూర్య
www.suryaa.com
నిజామాబాద్ కామారెడ్డి
బుధవారం 15 నవంబర్ 2023 పేజీలు 8




# కాంగ్రెస్ చెప్పే దొంగ హామీలు నమ్మి మోసపోకండి..







## కోరి కోరి కర్ణాటక కష్టాలను తెచ్చుకోవద్దు..

### కాకతీయ కాలువను 365 రోజులు నిండుగా ఉంచుతున్నాను..

### సబ్ స్టేషన్లు నిర్మించి కరెంటు కష్టాలు తీర్చాను..

### పుష్కరఘాట్‌తో సావెల్ రాష్ట్రమంతా తెలిసింది...

### పనిచేసిన వారికి ఓటేసి అభివృద్ధిని కొనసాగించుకోవాలి...

### మెండోరా మండలంలో మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి ప్రచారం..

నిజామాబాద్ ,నవంబర్ 14 (సూర్య న్యూస్)కాంగ్రెస్‌కు వేసే ఓటు తెలంగాణలో 24 గంటల కరెంటుకు చేటు అని రాష్ట్ర ఆర్అండ్‌బీ శాఖ మంత్రి, బీఆరెస్ అభ్యర్థి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ఆయన బాల్కొండ నియోజకవర్గం మెండోరా మండలం వెల్కటూరు, సావెల్, చాకిర్యాల్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కర్ణాటకలో ఎన్నికల్లో హామీ ఇచ్చి కూడా వ్యవసాయానికి సరిపడా కరెంటు ఇవ్వలేక.. రైతులచే నిరసనలు ఎదుర్కొంటున్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే తెలంగాణలో కూడా చాలీచాలని కరెంటు కష్టాలు తప్పవన్నారు. కాంగ్రెస్ వారు చెప్పే హామీలు నమ్మి మోసపోవద్దు అని కోరి కోరి కాంగ్రెస్‌తో కర్ణాటక లాంటి కష్టాలను తెచ్చుకోవద్దన్నారు. కాంగ్రెస్ హయాంలో కాకతీయ కాలువ నీటి కోసం రైతులు పడ్డ ఇబ్బందులు మరిచిపోలేమన్నారు. 2014 తరువాత తాను ఎమ్మెల్యేగా గెలిచాక కాకతీయ కాలువ నీటి కోసం రైతులు పడ్డ కష్టాలను, రైతులు ఆందోళనలను నిజాయితీగా స్వీకరించి ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో కాకతీయ కాలువను 365 రోజులు నిండుగా ఉండేట్లు చేశానన్నారు. తద్వారా కాకతీయ కాలువ నీటి సమస్య శాశ్వతంగా దూరం చేశానన్నారు. మంత్రి ఈ మాటలు చెబుతున్నప్పుడు రైతుల పెద్ద ఎత్తున జయజయ ధ్వానాలు చేశారు. 365 రోజులు కాకతీయ కాలువ ద్వారా నీటిని అందిస్తున్న ప్రశాంత్‌రెడ్డి జిందాబాద్ అని పెద్ద పెట్టున నినాదాలు చేశారు. వెంచిర్యాల్ వెల్కటూర్ మధ్య వర్షాకాలం రాకపోకలు నిలిచిపోయే సమస్యను గుండెవాగులో బ్రిడ్జి నిర్మించి అరవై ఏండ్ల సమస్యను పరిష్కరించానని అన్నారు. సావెల్, చాకిర్యాల్ విద్యుత్ సబ్ స్టేషన్ కోసం గ్రామాల రైతులు యాభై ఏండ్లుగా చెప్పులరిగేలా తిరిగినా తనకంటే ముందు పనిచేసిన వారు ఏమీ చేయలేకపోయారన్నారు. ఎమ్మెల్యేగా తాను ఎన్నికైన అనతి కాలంలోనే సీఎం కేసీఆర్‌కు ప్రత్యేకంగా విన్నవించి నూతన సబ్ స్టేషన్లు నిర్మించి ఈ రెండు గ్రామాల కల నెరవేర్చానన్నారు. సావెల్‌లో ప్రత్యేక కృషితో పుష్కర ఘాట్‌ను నిర్మించానన్నారు. దీంతో పుష్కరాల సమయంలో సావెల్ గ్రామం రాష్ట్రమంతా తెలిసిపోయిందన్నారు. పనిచేసిన వారికే ఓటు వేసి అభివృద్ధిని కొనసాగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ గ్రామాలు తెలంగాణ ఉద్యమంలో చురుగ్గా పాల్గొన్నాయని గుర్తు చేశారు. ఈ మూడు గ్రామాల్లో అడిగినవి, అడగనవి ఎన్నో పనులు చేసి పెట్టానన్నారు. మిషన్ భగీరథతో ఈ గ్రామాల పక్కనే ఉన్న గోదారి నీటిని అందించి ఇంటింటికి నల్లా పెట్టి మహిళలల నీటి కష్టాలు తీర్చానన్నారు. అరవై ఏండ్లు పాలించిన కాంగ్రెస్, టీడీపీ, బీజేపీ ఈ పని చేయలేకపోయాయని గుర్తు చేశారు. సావెల్‌లో 12 లక్షలతో స్మశాన వాటిక రూ. 20 లక్షలతో ఆరోగ్య ఉప కేంద్రం, రూ. 1.40 కోట్లతో సీసీ రోడ్లు అన్ని కుల సంఘాలకు కుల సంఘ భవనాలు తదితర అభివృద్ధి పనులు చేశానన్నారు. కొత్తగా బీడీ పీఎఫ్ వచ్చిన వారికి ఈసారి ప్రభుత్వం ఏర్పడగానే బీడి పింఛన్లు మంజూరు చేస్తామన్నారు. రుణమాఫీ అందరికీ అందుతుందన్నారు. అందరికీ అందేలా జిమ్మేదారీ నాదీ అని భరోసా ఇచ్చారు. ఆయా గ్రామాల్లో మంత్రికి మహిళలు, యువకులు,రైతులు ఘనంగా సాదర స్వాగతం పలికారు. మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని మళ్లీ ఐదేండ్లు ఇదే రీతిన అభివృద్ధి, సేవలు అందిస్తానన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో స్థానిక గ్రామ,మండల నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు మరియు ఆయా గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..

## ముఖ్యమంత్రి కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే



ఇందూర్,నవంబర్14(సూర్య న్యూస్) ముఖ్యమంత్రి కేసీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల .15.11.2023 బుధవారం గౌరవ ముఖ్యమంత్రి, బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కేసీఆర్ నిజామాబాద్ నగరం లోని జి.జి.కాలేజి గ్రౌండ్ లో ప్రజా ఆశీర్వదా సభకు విచేస్తున్న సందర్భంగా ఏర్పట్లాను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్ నాయకులు ప్రభాకర్ రెడ్డి, సుజిత్ సింగ్ ఠాకూర్,సూదం రవి, సత్య ప్రకాష్,ముచుకుర్ నవీన్,%=ా% నర్సింహ,రాజేంద్ర



ప్రసాద్,కరిపే రాజు తదితరులు పాల్గొన్నారు.

## యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్

నిజామాబాద్, నవంబర్14(సూర్య న్యూస్)నిజామాబాద్ పట్టణంలోని చంద్రశేఖర్ కాలనీలో వాడవాడ తిరుగుతూ. విన్నూత రీతిలో చాయ్ చేస్తూ . బట్టలు ఇస్త్రీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించిన అర్బన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అనంతరం మాట్లడుతూ.. తెలంగాణ వచ్చిన తర్వాత కూడా రాష్ట్ర పరిస్థితి మారలేదన్నారు. రాష్ట్రం సిద్ధించి తొమ్మిదేళ్లు అవుతున్నా యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నిజామాబాద్ పట్టణంలో అభివృద్ధి కంటే పది రెట్లు ఎక్కువ. అవినీతి జరుగుతుందన్నారు వాడవాడలో తిరుగుతు ప్రజల సమస్యలు చూస్తుంటే గుండె తరుక్కు పోతుంది అన్నారు.సమస్యలన్నీ తీరాలంటే కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇవ్వాలని అన్నారు.ఓటర్లను



కలుస్తూ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని షబ్బీర్ అలీ కోరారు.కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల గురించి వివరించారు.అర్హులందరికి ఫించన్? రావడం లేదు. లబ్ధిదారులకు తెల్లరేషన్ కార్డులు ఇవ్వడం లేదని విమర్శించారు.కాంగ్రెస్‌కి నిజామాబాద్ కంచుకోటలా ఉందన్నారు. పాదయాత్రలో

మిగతా 2వ పేజీ లో...

# యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

పాదయాత్రలో సర్వ కుల, మతాల ప్రజలు బ్రహ్మరథం పడుతూ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తహర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ %మీాజ% ఆకుల లలిత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త నిహార్, %చీాఖ×% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్, జిల్లా %చీాఖ×% అధ్యక్షులు వేణు,స్వామి గౌడ్, సబర్, నూర్, ప్రవీణ్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ప్రకాష్ గౌడ్, తతిదరులు పాల్గొన్నారు.

## బోర్గం లోని లక్ష్మి గణపతి ఆలయములో యజ్ఞ, హెూమము చేసినా బాజిరెడ్డి గోవర్ధన్.

ఇందూర్,నవంబర్14(సూర్య న్యూస్)రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండలం బోర్గం( పి )గ్రామం లోని శ్రీ లక్ష్మి గణపతి మహా ఆలయం లో మంగళవారం నిజామాబాదు రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులు వేద పండితులతో యజ్ఞ హెూమం, ఆధ్యాత్మిక పూజ కార్యక్రమలు చేశారు. పూజ కార్యక్రమల అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ 30 వ తేదీన జరగ బోయే ఎన్నికల్లో బి అర్ ఎస్ ప్రభుత్వం భారీ మెజారిటీ తో గెలిచి కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని అన్నారు. రాష్టం లో కెసిఆర్ అనేక పథకాలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసారని అలాగే 24 గంటలు కరెంటు, రైతు బంధు, కల్యాణలక్ష్మి, మైనార్టీ బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మి, దళిత బందు, ఆరోగ్య శ్రీ, సీఎం సహాయానిది, రైతులకు రుణమాఫీ వంటి పథకాలతో రాష్టాన్ని బంగారు తెలంగాణ గా మార్చారాణి అయన అన్నారు.ఇవ్వే కాకుండా రూరల్ నియోజకవర్గం లో నేను చేసినటువంటి అభివృద్ధి పనులు నా విజయం భారీ మెజారిటీ తో వుంటుందని తెలిపారు. పూజ కార్యక్రమం లోధర్పల్లి జడ్పీటీసీ, జిల్లా ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్,మాజీ ఎం ఎల్ సి వి జి గౌడ్, నూడా మరియు ఒలింపిక్ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి,నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

## బోర్గం లోని లక్ష్మి గణపతి ఆలయములో యజ్ఞ, హెూమము చేసినా బాజిరెడ్డి గోవర్ధన్.



ఇందూర్,నవంబర్14(సూర్య న్యూస్)రూరల్ నియోజకవర్గం లోని మోపాల్ మండలం బోర్గం( పి )గ్రామం లోని శ్రీ లక్ష్మి గణపతి మహా ఆలయం లో మంగళవారం నిజామాబాదు రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ కుటుంబ సభ్యులు వేద పండితులతో యజ్ఞ హెూమం, ఆధ్యాత్మిక పూజ కార్యక్రమలు చేశారు. పూజ కార్యక్రమల అనంతరం బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ 30 వ తేదీన జరగ బోయే ఎన్నికల్లో బి అర్ ఎస్ ప్రభుత్వం భారీ మెజారిటీ తో గెలిచి కెసిఆర్ హ్యాట్రిక్ ముఖ్యమంత్రి గా ప్రమాణ స్వీకారం చేయడం జరుగుతుందని అన్నారు. రాష్టం లో కెసిఆర్ అనేక పథకాలు చేపట్టి పేద ప్రజల అభ్యున్నతి కోసం కృషి చేసారని అలాగే 24 గంటలు కరెంటు, రైతు బంధు, కల్యాణలక్ష్మి, మైనార్టీ బంధు, బీసీ బంధు, గృహ లక్ష్మి, దళిత బందు, ఆరోగ్య శ్రీ, సీఎం సహాయానిది, రైతులకు రుణమాఫీ వంటి పథకాలతో రాష్టాన్ని బంగారు తెలంగాణ గా మార్చారాణి అయన అన్నారు.ఇవ్వే కాకుండా రూరల్ నియోజకవర్గం లో నేను చేసినటువంటి అభివృద్ధి పనులు నా విజయం భారీ మెజారిటీ తో వుంటుందని తెలిపారు. పూజ కార్యక్రమం లోధర్పల్లి జడ్పీటీసీ, జిల్లా ఒలింపిక్ సంఘ ఉపాధ్యక్షులు బాజిరెడ్డి జగన్,మాజీ ఎం ఎల్ సి వి జి గౌడ్, నూడా మరియు ఒలింపిక్ చైర్మన్ ఈగ సంజీవరెడ్డి,నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాక్షస పాలను అంతమొందించాలి...



## అన్ని శక్తులు ఏకమై కేసీర్ ను గద్దె దించే వరకు మా పోరాటం కొనసాగుతుంది... ప్రొఫెసర్ కోదండరాం....

నిజామాబాద్ నవంబర్ 14 (సూర్య న్యూస్)రాక్షస పాలను అంతమొందించడానికి అన్ని శక్తులు ఏకమై కేసీర్ ను గద్దె దించే వరకు మా పోరాటం సాగుతూనే ఉంటుందని ప్రొఫెసర్ కోదండరాం అన్నారు. నిజామాబాద్ పట్టణంలో తెలంగాణ జన సమితి పార్టీ నుండి నామినేషన్ వేసిన జాఫర్ గారు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి షబ్బీర్ అలీ గెలుపు కొరకు ఆయనకు మద్దతుగా ఓట్లు చీలకుండా ఉండడానికి తన నామినేషన్ ఉపసంహరించుకొని పూర్తిస్థాయిగా మద్దతు తెలుపుతూ ఆయన గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ జాఫర్ కు కృతజ్ఞతలు తెలుపుతూ తనకు మద్దతుగా ఓట్లు చిలకుండా నామినేషన్ ఉపసంహరించుకుని నా గెలుపుకు కృషి చేస్తున్నందుకు రాబోయే కాలంలో వారికి సముచిత న్యాయం చేస్తానన్నారుప్రొఫెసర్ కోదండరాం మాట్లాడుతూ రాక్షస పాలను అంతమొందించడానికి అన్ని శక్తులు ఏకమై కేసీర్ ను గద్దె దించే వరకు మా పోరాటం సాగుతూనే ఉంటుంది.బంగారు తెలంగాణ గా చేసుకుందామనుకుంటే అప్పుల తెలంగాణ చేసి యువతను తాగుబోతు చేస్తున్నారు.5 లక్షల కోట్ల అప్పులు తప్ప తెలంగాణలో కొత్తగా ఒరిగింది ఏమీ లేదు.కాలేశ్వరం మేడిగడ్డ బ్యారేజీ కట్టి కమిషన్ల కక్కుర్తి తో నాసిరకంగా కట్టారు ఈరోజు కూలిపోవడానికి వస్తున్నాయి.మళ్లీ కేసీఆర్ ను గెలిపిస్తే మన రాష్ట్రం కోలుకోవడం చాలా కష్టం అవుతుంది.అందరు ఏకమై బిఆర్ఎస్ ను గద్దరించడానికి కంకణం కట్టుకోవాలి మహిళలు యువకులు, రైతులు సీనియర్ సిటిజన్స్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు వేసేందకు ముందు వరుసలో ఉండాలిఅన్నారు.

# అన్నదమ్ములు .. తండ్రి గెలుపు కొరకు తనయుల వ్యూహాలు









బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 14(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ బారాస అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి గెలుపు కొరకు ఆయన కుమారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు. ఈ ఎన్నికల్లో భారీ మెజార్టీయే లక్ష్యంగా వ్యూహరచన చేస్తున్నారు. బాన్సువాడలో 40 సంవత్సరాలుగా ప్రజా సేవలో నిమగ్నమైన తండ్రి పోచారంను ఈ ఎన్నికల్లో అత్యాధిక మెజార్టీతో గెలిపించుకోవాలని ఆరాట పడుతున్నారు. వయస్సు పైబడడంతో ఇదే తన చివరి ఎన్నిక అని పోచారం బహిరంగ సభలో చెబుతుండడంతో, ఆయన కుమారులు ఈ ఎన్నికలను సవాల్‌గా తీసుకున్నారు. పోచారం శ్రీనివాస్‌రెడ్డి కుమారుల్కెన రవీంధర్‌రెడ్డి, సురేంధర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డిలు ఎన్నికల్లో రికార్డు స్థాయి మెజార్టీతో తండ్రిని గెలిపించాలని తమద్కెన శ్కెలిలో ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గంలోని పార్టీ నేతలకు, కార్యకర్తలకు దిశా నిర్దేశం గావిస్తున్నారు. శ్రీనివాస్‌రెడ్డి చిన్నకుమారుడ్కెన భాస్కర్‌రెడ్డి ఉమ్మడి జిల్లాల డీసీసీబీ చ్కెర్మెన్‌గా నియోజకవర్గ ప్రజలందరికి సుపరిచితుడే. పార్టీలో ఆయన మాస్ లీడర్‌గా పేరుగాంచారు. యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఆయన యువతకు చేయుతనిచ్చేందుకు పలు కార్యక్రమాలు చేపడుతుంటారు. యువత ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఉచిత శిక్షణ వంటి కార్యక్రమాలు చేపట్టారు. కానిస్టేబుల్ ఉద్యోగాల కొరకు ప్రయత్నాలు చేస్తున్న వారికి శిక్షణ ఇప్పించి పలువురు ఉద్యోగాలు సాధించేందుకు తోడ్పడ్డారు. పోచారం సురేంధర్‌రెడ్డి పార్టీ రాష్ట్ర నాయకులుగా కొనసాగుతూ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ, నియోజకవర్గ సమస్యల పరిష్కారం కొరకు కృషిచేస్తున్నారు. నిగర్వి, మృదు స్వభావిగా పేరుగాంచిన సురేంధర్ నియోజకవర్గంలోనే వర్ని, చందూర్, కోటగిరి, రుద్రూర్, పొతంగల్ మండలాల్లో పట్టు సాధించారు. నియోజకవర్గంలో సోదరులిద్దరు పరస్పర అవగాహనతో పార్టీని ముందుకు నడిపిస్తున్నారు. సోదర భందంతో అన్యోన్యంగా ఉంటూ పార్టీ బలోపేతమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గాన్ని 10 వేల కోట్ల రూపాయలతో అభివృద్ధిపరిచిన శ్రీనివాస్‌రెడ్డికి మంచి మెజార్టీ కట్టబెట్టాలని కదం తొక్కుతున్నారు. పార్టీ నేతలు, కార్యకర్తలతో సామరస్యంగా ఉంటూ గ్రామాలలో ఓట్లు చీలిపోకుండా చర్యలు చేపడుతున్నారు. పార్టీ బలాలు, బలహీనతలను బేరీజు వేసుకుంటూ నేతలను అప్రమత్తం చేస్తున్నారు. గెలుపే కాదు మెజార్టీయే లక్ష్యం అని ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేశారు. పోచారం పెద్దకుమారుడ్కెన రవీంధర్‌రెడ్డి వృత్తిరీత్యా పిల్లల వైద్య నిపుణులు. రాజకీయాలకు దూరంగా ఉండే ఆయన ఎన్నికల సమయంలో తండ్రికి, సోదరులకు చేదోడువాదోడుగా ఉండేందుకు, వైద్యవృత్తికి విరామం ఇచ్చి ఎన్నికల ప్రచార కార్యక్రమాలలో పాల్గొంటారు. ఎన్నికలప్పుడు నియోజకవర్గంలోని కొన్ని మండలాలకు ఆయన ఇంచార్జిగా వ్యవహారిస్తారు. ప్రత్యక్ష రాజకీయాలలో లేకున్నా పరిస్థితులు అంచనా వేయడంలో నేర్పరి అని ఆయన పేరుగాంచారు. పరిస్థితులు ఎలా ఉన్నా అప్పటికప్పుడు చక్కదిద్ది పార్టీకి బలం చేకూరుస్తారని పార్టీ వర్గాలు చెప్పుకుంటాయి. ఈ ఎన్నికలను సోదరులు ముగ్గురు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని తండ్రికి రికార్డు స్థాయి మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ శిబిరం

పిట్లం,నవంబర్14,(సూర్య మేజర్ న్యూస్) చైతన్యంతోనే మధుమేహాన్ని నిర్మూలన సాధ్యపడుతుంది అని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఎస్వి కిషన్ అన్నారు.ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు రమణ గౌడ్ సహకారంతో మధుమేహ నిర్ధారణ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోశాధికారి కాశిరెడ్డి,సభ్యులు వేణుగోపాల్, లక్ష్మీనారాయణ,రాజు సెట్,బెజగం శేఖర్ పాల్గొన్నారు.



# యువత నిరుద్యోగంతో మిగిలిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

సర్వ కుల, మతాల ప్రజలు బ్రహ్మరథం పడుతూ మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు తహర్ బిన్ హందన్, పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, మాజీ %మీాజ% ఆకుల లలిత, మాజీ మేయర్ ధర్మపురి సంజయ్,సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు, యువజన కాంగ్రెస్ సోషల్ మీడియా జాతీయ సమన్వయకర్త నిహార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విపుల్, జిల్లా అధ్యక్షులు వేణు,స్వామి గౌడ్, సబర్, నూర్, ప్రవీణ్ గౌడ్, సత్యనారాయణ యాదవ్, ప్రకాష్ గౌడ్, తతిదరులు పాల్గొన్నారు.

# బాలల దినోత్సవం..



రాజంపేట నవంబర్ 14 సూర్య న్యూస్బాలల దినోత్సవంఏటా నవంబర్ 14న జరుపుకుంటారు. ఇది బాల్య స్ఫూర్తిని జరుపుకోవడానికి మరియు భారతదేశ మొదటి ప్రధాన మంత్రికి నివాళులర్పించడానికి అంకితం చేయబడిన రోజు,పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ. అని ఆప్యాయంగా పిలుస్తారుచాచా నెహ్రూ, అతను కేవలం ఒక రాజనీతిజ్ఞుడు కాదుబీ అతను యువ మనస్సులను పెంపొందించే శక్తిని విశ్వసించే దూరదృష్టి గలవాడు. పిల్లల పట్ల ఆయనకున్న ప్రేమ ఎంతగానో తెలిసిపోయిందంటే ఆయన పుట్టిన రోజు నవంబర్ 14ని బాలల దినోత్సవంగా జరుపుకుంటారు.దేశవ్యాప్తంగా, పాఠశాలలు మరియు కమ్యూనిటీలు నవ్వు, ఆటలు మరియు మాయాజాలంతో సజీవంగా ఉంటాయి. ప్రతి బిడ్డ కలిగి ఉన్న అమాయకత్వం, సృజనాత్మకత మరియు అపరిమిత సామర్థ్యాన్ని ఆదరించే రోజు ఇది. సాంస్కృతిక కార్యక్రమాల నుండి వినోదభరితమైన కార్యక్రమాల వరకు, బాలల దినోత్సవం అనేది యువ తరం యొక్క వైవిధ్యం మరియు శక్తిని ప్రతిబింబించే ఆనందం యొక్క కాలిడోస్కోప్.

బాలల దినోత్సవం యొక్క శక్తివంతమైన ప్రపంచం నుండి ఇక్కడ కొన్ని ప్రసంగ ఆలోచనలు ఉన్నాయి, ఇవి ఏ సమావేశమైనా వెలుగులోకి వస్తాయి.పిల్లలు భవిష్యత్తు మాత్రమే కాదుబీ అవి వర్తమానం. బాలల దినోత్సవాన్ని జరుపుకోవడం కేవలం వినోదం మరియు ఆటల రోజు మాత్రమే కాదుబీ వారు ప్రపంచానికి తీసుకువచ్చే అద్భుతమైన సామర్థ్యాన్ని పెంపొందించడానికి, మార్గనిర్దేశం చేయడానికి మరియు అభినందించడానికి ఇది ఒక రిమైండర్. ప్రతి బిడ్డ కలలు మరియు అవకాశాల యొక్క ఏకైక విశ్వం అని గుర్తించడానికి ఇది ఒక రోజు. మీరు మీ ప్రసంగంలో ఈ అంశాలను ప్రస్తావించవచ్చు.ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి మధ్య సంబంధం గురించి మాట్లాడండి

ఉపాధ్యాయుడు మరియు విద్యార్థి మధ్య ఉన్న అందమైన బంధాన్ని అన్వేషించండి. ఈ యువ డ్రీమర్‌ల మనస్సులను రూపొందించడంలో ఉపాధ్యాయులు ఎలా కీలక పాత్ర పోషిస్తారో నొక్కి చెప్పండి. ప్రతి బిడ్డ జ్ఞానం, ప్రేమ మరియు మార్గదర్శకత్వంతో చిత్రించబడటానికి వేచి ఉన్న కాన్వాస్. భావి తరాన్ని కేవలం జ్ఞానంతో కూడుకున్నదే కాకుండా కరుణ మరియు సానుభూతితో కూడిన శిల్పంగా తీర్చిదిద్దడంలో ఈ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేయండి.ఈ సందర్భంగా రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ శారదా శిశు మందిర్ పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు పాండరీ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే నిర్వహించారు..

# ఈ.వి.ఎం. వి.వి.ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలి






**- జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్**

కామారెడ్డి, నవంబర్ 14, సూర్య :నామినేషన్ల పరిశీలన ప్రక్రియ ముగియడంతో పాటు బుధవారం ఉపసంహరణ అనంతరం బరిలో నిలబడే అభ్యర్థులకు అనుగుణంగా పొరుగు జిల్లాల నుండి ఈ.వి.ఎం. వి.వి.ప్యాట్ల సర్దుబాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం అదనపు కలెక్టర్లు . రిటర్నింగ్ అధికారులతో కలిసి పోలిసు కార్యాలయం సమీపంలోని ఓట్ల లెక్కింపు కేంద్రాలను పరిశీలించి ఏర్పాట్లపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ల ఉపసంహరణ ముగిసిన వెంటనే అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తూ బ్యాలట్ పేపర్ ముద్రణ చేపట్టాలన్నారు. ఓటరు జాబితా సిద్ధంగా ఉంచుకోవాలని, ఓటరు స్లిప్పుల పంపిణితో పాటు ప్రతి ఇంటికి ఓటర్ గైడ్ పంపిణి జరిగేలా చూడాలన్నారు. ఫారం-12 డి ద్వారా ఇంటివద్దే ఓటింగ్ వేయుటకు దరఖాస్తు చేసుకున్న వారి నుండి పోస్టల్ బ్యాలెట్ ను రెండు రోజులల్లో తీసుకునేలా రూట్ మ్యాప్ తో బృందాలను సిద్ధం చేసుకొని, రాజకీయ పార్టీల ఏజెంట్లకు సమాచారమందించాలన్నారు. నియోజక వర్గాలలో ఏర్పాటు చేస్తున్న 23 ఆదర్శ పోలింగ్ స్టేషన్లతో పాటు , ప్రతి నియోజక వర్గంలో 5 మహిళా పోలింగ్ స్టేషన్లు, దివ్యంగుల కోసం, యువత కోసం ప్రతి నియోజక వర్గంలో ఒక్కో పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేస్తున్నామని, వాటిని అన్ని హంగులతో ఆకర్షనీయంగా తీర్చిదిద్దాలని, నేను తప్పక ఓటేస్తాను అనే సెల్ఫ్ పాయింట్ ను ఏర్పాటు చేయాలన్నారు. . పోలింగ్ రోజు వాలంటీర్లను సేవలు ఉపయోగించాలని అన్నారు. అభ్యర్థులు చేసే ప్రతి ఖర్చును అకౌంటింగ్ చేయడంలో ఎన్నికల సంఘం నిశితంగా పరిశీలిస్తున్నదని, సువిధ ద్వారా వచ్చే వాటికి అనుమతులు మంజూరు చేస్తూ ప్రవర్తనా నియమావళిని ఉల్లంగిస్తూ సభలు,సమావేశాలు , ర్యాలీలు నిర్వహిస్తున్న వాహనాలు తిరుగుతున్న, లౌడ్ స్పీకర్లు ఉపయోగిస్తున్న,డబ్బు,మద్యం, కానుకలు పంపిణి, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాలో అనుమతి లేకుండా ప్రకటనలు వస్తున్నా నోటీసులు ఇచ్చి ఖర్చును బుక్ చేయాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు మను చౌదరి, చంద్ర మోహన్, రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, మన్నే ప్రభాకర్, ఎన్నికల పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డిలో కేసీఆర్ కు మాత్రం ఓటు వేయొద్దు



**-ఉద్యోగాలు భర్తీ చేస్తామని మోసం చేశారు**

**-కేసీఆర్ హఠావో.. తెలంగాణ బచావో**

**-కామారెడ్డిలో ఓయూ జెఏసి చైర్మన్ సత్యనారాయణ**

కామారెడ్డి, నవంబర్ 14, సూర్య :కామారెడ్డిలో కేసీఆర్ కు మాత్రం ఓటు వేయవద్దని ఓయూ విద్యార్థి జెఏసి చైర్మన్ కంభంపాటి సత్యనారాయణ ప్రజలను కోరారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో కేసీఆర్ కు ఓటు వేయవద్దని ఓయూ విద్యార్థి సంఘటన సమితి ఆధ్వర్యంలో భిక్షాటన చేపట్టారు. ఈ సందర్బంగా ఓయూ విద్యార్థి జెఏసి చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ.. తెలంగాణలో 92 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తానని కేసీఆర్ ప్రకటించాడని, ఉద్యోగాలు ఇవ్వకుండా దొంగ మాటలు చెప్పాడన్నారు. అదిగో డిఎస్సి, ఇదిగో డిఎస్సి అంటూ ఊరించాడని, 28 వేల టీచర్ ఉద్యోగాలు ఖాళీ అని 18 వేలు అని చివరికి 5 వేలు మాత్రమే నోటిఫికేషన్ జారీ చేసారని, వాటి భర్తీ ఎప్పుడో తెలియదన్నారు. కేసీఆర్ ఓటమికి తిరుగుతా అని గతంలోనే చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు. గజ్వేల్ ప్రజలను పీల్చి పిప్పిచేశారని, అక్కడ ఒడిపోతాడని తెలిసి ఇప్పుడు కామారెడ్డి వచ్చారని తెలిపారు. కామారెడ్డిలో భూములు అమ్ముకోవడానికే కేసీఆర్ వస్తున్నారని, ప్రజలు జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఇంటికో ఉద్యోగం అని చెప్పి మోసం చేసిన కేసీఆర్ ను ఓడించి రాజకీయ నిరుద్యోగిని చేయాలని పిలుపునిచ్చారు. లక్షల అప్పు చేసి ఉద్యోగాలకు ప్రిపేర్ అయితే ప్రశ్నాపత్రాలు లీకేజీ చేశారని, లికేజీలపై సిట్ వేసినా ఇప్పటికి అతీ గతీ లేదని, టీఎస్పీఎస్సి పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ఇక్కడ కేసీఆర్ పై పోటీ చేస్తున్న రేవంత్ రెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు.

# ఎస్.వై ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ పంపిణీ



కలెక్టరేట్ ,నవంబర్ 11 (సూర్య న్యూస్)రైల్వే స్టేషన్ ముందు అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉన్న రాధా అనే నిరుపేద మహిళకు ఎస్.వై ఫౌండేషన్ ద్వారా వీల్ చైర్ అందించడం జరిగింది.

ఈ సందర్భంగా %×ఖీఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ మాట్లాడుతూ...జాగో తెలంగాణ బస్సుయాత్రలో భాగంగా ఈ నెల 5న నిజామాబాద్ జిల్లా కేంద్రానికి వచ్చిన జాగో తెలంగాణ కన్వీనర్, రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళి రైల్వే స్టేషన్ ముందు రాధా అనే నిరుపేద మహిళ నడవలేని పరిస్థితిని చూసి వీల్ చైర్ అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఎస్.వై ఫౌండేషన్ వారితో మాట్లాడి, వారిద్వారా ఈరోజు వీల్ చైర్ ను అందివ్వడం జరిగిందన్నారు. ఇందుకు సహకరించిన కృష్ణమూర్తి, దీపక్ లకు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో నర్సింలు, %ూణూఖ% జిల్లా ప్రధాన కార్యదర్శి కే.గణేష్, %ఎూ% నాయకులు అభి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## 25 ఎన్నికల కేసులు నమోదు..

## సీపీ వెల్లడి..



నిజామాబాద్,నవంబర్14( సూర్య న్యూస్) లిఎన్నికల ప్రవర్తన నియమావళిలో తెలియజేసిన నిబంధనలకు వ్యతిరేకంగా వివిధ రాజకీయ పార్టీలవారు మరియు వ్యక్తులపై తేది : 9-10-2023 నుండి తేది : 14-11-2023 వరకు మొత్తం ఎన్నికల కేసులు 25 నమోదు చేయడం జరిగిందిలి. ఇందులో ప్రధానంగా

1) మతాలను రెచ్చగొట్టే విధంగా ఉపాన్యాసంలి

2) ప్రార్థన స్థలాలకు సంబంధించిన ప్రదేశాలను ఉపయోగించి ప్రచారం చేయడం

లి3) పార్టీ పేరుతో సర్వేలు నిర్వహించి తమ పార్టీ వారికి ఓటు వేయాలని తెలిపిన వారిపైలి

4) డబ్బులు పంపిణి చేస్తున్నవారిపై

5) ఎలాంటి అనుమతులు తీసుకోకుండా పార్టీ ప్రచారం నిర్వహిస్తున్న వారిపై

6) ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కల్గించే వారిపై ఇప్పటి వరకు కేసులు నమోదు చేయడం జరిగింది

నమోదయిన వాటిలో కొన్ని ఎన్నికల కేసుల వివరాలు ఈ దిగువ విధంగా గలవు

1) నవిపేట (మం) రాంపూర్ చౌరస్తాలో ఒక రాజకీయ పార్టీ కార్యవర్గ సభ్యుడు మరియు 8 మంది అనుచరులు ప్రజలను రెచ్చగొట్టే విధంగా మాట్లాడినందులకు కేసు నమోదు చేయడం జరిగింది.

2) సర్వేలు నిర్వహించినందులకు బోధన్ టౌన్, బోధన్ రూరల్, నిజామాబాద్ టౌన్, ఆర్మూర్లో రాజకీయ పార్టీ అనుమతి లేకుండా ప్రైవెయిట్ ఏజన్సీల ద్వారా సర్వే నిర్వహిస్తున్నప్పుడు ప్రజలు వీటిపై అనుమానంతో పోలీసులకు సమాచారం ఇచ్చిన సందర్భంలో 26 మంది పై కేసులు నమోదు చేయడం జరిగింది.

3) బోధన్ టౌన్ లో ఒక రాజకీయ పార్టీకి సంబంధించిన అభ్యర్థి శుక్రవారం నాడు జుమ్మ ప్రార్థన సమయంలో మజీదులో ప్రచారం నిర్వహించినందులకు కేసు నమోదు అయినది.

4) ఆర్మూర్ నియోజకవర్గం పరిధిలోని అలూర్ గ్రామ పంచాయితీ వద్ద రాత్రి సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ కు సంబంధించిన ఎన్నికల అధికారి తనిఖీలు నిర్వహిస్తున్న సందర్భంలో ఒక కారును ఆపి తనిఖీ చేయగా అట్టి వాహనంలో ఉన్న వారు తనిఖీలు నిర్వహిస్తున్న సిబ్బందికి విధులకు ఆటంకం కలిగించినందులకు కేసు నమోదు

5) ఎడపల్లి ( మం ) అశోక్ పార్కు నెహ్రూ నగర్లో ఒక రాజకీయ పార్టీకి చెందిన వారు ఎలాంటి అనమతి లేకుండా సమావేశం నిర్వహించడంతో పాటు డబ్బులు పంపిణి చేయడం వలన కేసు నమోదు చేయడం జరిగింది.

6) ఇందల్ వాయి టోల్ ప్లాజా వద్ద ఒక రాజకీయ పార్టీకి చెందిన కారు హైదరాబాద్ నుండి నిర్మల్ వైపు వస్తునప్పుడు తనిఖీలు చేయగా అందులో మతదారులకు ప్రభావితం చేయడం కోసం పార్టీ పేరుతో ప్రింట్ అయిన బొట్టుడబ్బలు ఉన్నందున కేసు నమోదు అయినది.

లికావున ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున, ఏ పార్టీవారయిన, ఏ వ్యక్తులయిన ఎవ్వరయిన ఎలాంటి చర్యలకు పాల్పడిన ఎన్నికల ప్రవర్తన నియమావళి చట్ట ప్రకారం వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందిలి.

# మోర్తాడ్ ఎంపిటిసి శాస్త్రి ఘర్ వాపసి,తిరిగి సొంత గూటికి చేరిక





## గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన మంత్రి వేముల

వేల్పూర్,నవంబర్14(సూర్య న్యూస్)మోర్తాడ్ మండల కేంద్రం ఎంపిటిసి గరిసే శాస్త్రి తిరిగి బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.. గత కొద్ది రోజుల క్రితం కాంగ్రెస్ పార్టీ లో చేరిన ఆయన ఘర్ వాపసి అయ్యారు.. సీఎం కెసిఆర్ పాలన లోనే సబ్బండ వర్ణాలు సంతోషంగా ఉంటాయని అయన భావించి తిరిగి సొంత గూటికి చేరారు.

**వేముల సమక్షంలో బీఆరెస్ లో చేరికలు**

సీఎం జనరంజక పాలన, అభివృద్ధి పనులకు ఆకర్షితులై పలువురు మంత్రి వేముల సమక్షం లో బీఆరెస్ లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించారు. బడాభీంగల్ నుండి ఛాలెంజ్ యూత్ సభ్యులు,రజక రాయల్స్ యూత్ సభ్యులు,కమ్మర్పల్లి మండలం ఆసకొత్తూరు గ్రామ నాయకపోడు సంఘానికి చెందిన 20 కుటుంబాలు,యువకులు,వేల్పూర్ మండలం అంక్సాపూర్ గ్రామం నుండి సుంకేట చిన్న మల్లారెడ్డి ఆధ్వర్యంలో యువకుల రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో మంగళ వారం బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు.

**మంత్రి వేములకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానాలు**

బాల్కొండ నియోజకవర్గ నలుమూలల అన్ని గ్రామాల నుండి మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి గారికి ప్రజల్లో విశేష ఆదరణ లభిస్తోంది. పలు కుల సంఘాలు మరియు యువజన సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు తెలుపుతూ ఏకగ్రీవ తీర్మానాలు చేస్తున్నారు.

అందులో భాగంగా... బడా భీంగల్ గ్రామానికి చెందిన సుమారు 50 మంది సభ్యులతో కూడిన ఛాలెంజ్ యూత్ ఏకగ్రీవ తీర్మానము చేశారు. అభివృద్ధి ప్రదాత వేముల ప్రశాంత్ రెడ్డికే మా ఓటు అంటూ ముక్త కంఠంతో నినదించారు. అందుకు సంబంధించిన తీర్మాన పత్రాలు మంత్రికి అందజేశారు. తనకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేయడం పట్ల మంత్రి వేముల హర్షం వెలిబుచ్చారు. వారి అభిమానానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ సొసైటీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు








నిజామాబాద్ టౌన్, నవంబర్ 14( సూర్య న్యూస్)మంగళవారం స్థానిక మారుతీనగర స్నేహ సొసైటీ ఫర్ రూరల్ దివ్యాంగుల ప్రత్యేక పాఠశాలలో బాలల దినోత్సవాన్ని ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమునికి సంక్షేమ అధికారి రసూల్ బి ముఖ్య-అతిథిగా పాల్గొని పండిటి జవహర్ లాల్ నెహ్రూపం త్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులు ఆర్పించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిఆమె ప్రసంగించారు.ఆమె ఈ సందర్భంగా మాట్లాడుతూ జవహారర్ లలో నెహ్రూంకి పిల్లలంటేమక్కువ కలిగిన వ్యక్తిగా ఆయన పుట్టినరోజును బలల దినోత్సవంగా,జరుపుకుంటాము. పిల్లలు సమునం కాబట్టి పిల్లలకు సేవ-చేయడం ద్వారా పుణ్యాన్ని పొందవచ్చు. అందులను దివ్యాంగులకు,చేయడం ద్వారా పుణ్యాన్ని పొంది స్వరానికి వెళ్తాం అని అన్నారు.ఈ రోజు దివ్యాంగ బలలు పాన్సీ డ్రస్సు వేశాదారణలో చక్కగా, నీటించడమే కాకుండా మంచి డైలాగులతో అందరిని అలరించగలిగాం - అని వీరు సకలాంగులతో సమానంగా సాంస్కృతిక కార్యక్రములు మరియు యోగా నిర్వహించారని వారికి శిక్షణ యిచ్చిన సిబ్బందికి మరియుయుజామున్యానికి ధన్యవాదాలు తెల్పరు.సేవాజిఈ కార్యక్రమునికి అతిథిగా పాల్గొన్న డాఎం రవితేజ మునసికవైద్య నిపుణుడు మాట్లాడుతూ మనిషి ఏది చేసిన తన సంతోషం కోసం,ఆనందం కోసం చేస్తాడు కావున ప్రతి ఒక్కరు జీవితంలో ఒక మంచిపని చేసి సంతోషంగా ఉండాలని అన్నారు. దివ్యాంగులల(మానసిన-. వికలాంగబాలలు) వారికి బంధ దుంఖం ఏది తెలవదు అని వారుఎల్లప్పుడు సంతోషంగా నవ్వుమొఖంతో ఉంటారని అన్నారు బాలల దినోత్సవం సందర్భంగా స్నేహా సొసైటిలోని దివ్యాంగ- బలలు విచిత్ర వేశా దారణలతో వివిధ నాయకులను పోలిఅభినయించారు .ముఖ్యంగా జాతిపిత మహాత్మగాంధీ, జవహర్లాల్సి ఝున్యలక్ష్మీబాయి, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, భగలిసింగ్, మదర్ తెరిస్సా, చాకలపిలమ్మ, సోయబుల్లాఖాన్, సైనికుడు, పంతులు, కొమరంభీం, కోయదార, సోదమ్మ, రాధాకృష్ణుడు, స్వచ్ఛ భారత మరియు హనుమన్ జీ పాత్రలలో విచిత్ర వేశాదారణ చేశారు.

ఈ కార్యక్రమానికి స్నేహాసొసైటి కార్యదర్శి యస్. సిదయ్య, కార్యవరసభ్యుడు విరశం, డాఎం మానస్, ప్రినిపాల్ యస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ రాజేశ్వరి, చికారి గంగాధర్ మునసిక వికలాంగులు, అంధులు, సిబ్బంది, దివ్యాంగ బాలల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమములో దివ్యాంగ బలలు, సాంస్కృతిక కార్యక్రములు మరియు మెగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా పోటిలలో నిర్వహించిన విజేతలు అయిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

ఈ కార్యక్రమములో పాల్గోన అతిథైలకు యజమాన్యం సన్మానించారు.

## ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా

### - బిఎస్పి పార్టీ అభ్యర్ధి జమున రాథోడ్



కామారెడ్డి, నవంబర్ 14, సూర్య :ఒక్కసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తా అని ఎల్లారెడ్డి నియోజకవర్గ బిఎస్పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జమున రాథోడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మహిళా అభ్యర్థిగా జిల్లా వ్యాప్తంగా ఎన్నో సంవత్సరాల నుండి ప్రజల్లో ఉంటూ సేవలు చేస్తున్నానని ఈ ఒక్కసారి మాత్రం మహిళగా తనకు అవకాశం ఇవ్వాలని, ఏనుగు గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని అన్నారు.

ఎల్లారెడ్డి నియోజకవర్గం రామారెడ్డి మండలంలో రామారెడ్డి, ఇసనపల్లి, కన్నాపూర్, కన్నాపూర్ తండా గ్రామాల్లో బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థిగా జమున రాథోడ్ ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఎక్కడ చూసినా జనాలు జమున రాథోడ్ చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ పార్టీల పరంగా తనకు జరిగిన మోసాన్ని గుర్తు చేసుకుంటూ జమున రాథోడ్ గారికి అండగా ఉంటామని ఏనుగు గుర్తుకు ఓటేద్దం జమునక్కను గెలిపించుకుందాం అని పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డిలో బిజెపి జెండా ఎగరేస్తాం

### - బిజెపి పార్టీ అభ్యర్ధి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి



కామారెడ్డి, నవంబర్ 14, సూర్య :ఎల్లారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగరేస్తామని బిజెపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి మాట్లాడుతూ గత 20 సంవత్సరాల నుంచి నియోజకవర్గంలో ఎన్నో రకాల సేవలు అందిస్తూ ప్రజల మధ్యలో ఉంటున్నానని, నిరుపేదలకు ఎంతోమందికి ఆదుకుంటూ ప్రజా సమస్యల మీద పోరాటం చేస్తూ నిత్యం ప్రజల మధ్యలో ఉంటున్నానని అన్నారు. కావున ఒక్క అవకాశం ఇచ్చి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఎల్లారెడ్డి నియోజకవర్గ అభివృద్ధి నా లక్ష్యం అని అన్నారు..

అదేవిధంగా దేశవ్యాప్తంగా నరేంద్ర మోడీ చేస్తున్నటువంటి సేవలను, మంచి పనులను ప్రజలకు వివరించారు. తెలంగాణ అభివృద్ధి డబుల్ ఇంజన్ సర్కార్ తోటి సాధ్యమని వివరించారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారం లింగం పేట్ మండలంలోని కంచుమల్, కొండాపూర్, ముంబోజి పెట్, ముంబోజి పెట్ తాండ, భవానిపేట్, జల్దిపల్లి, ఎక్క పల్లి తాండ, ఎక్కపల్లి, సజ్జన్ పల్లి, శెట్టిపల్లి సంగారెడ్డి, మాలపాటి గ్రామాలలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు ఎక్కడ చూసినా సుభాష్ రెడ్డి చేసినటువంటి సేవలను గుర్తు చేసుకుంటూ తనకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాన్ని గుర్తు చేసుకుంటూ సుభాష్ రెడ్డికి అండగా ఉంటామని కమలం పువ్వు గుర్తుకు ఓటేద్దాం సుభాష్ అన్నని గెలిపిద్దామని గ్రామ ప్రజలు వారికి పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# యువకులు నెహ్రూ ఆశయాలను ఆలోచనలను తీసుకొని ముందుకు వెళ్లాలని ...దేశాభివృద్ధి లక్ష్యం గా ముందుకు పోవాలన్నారు



నిజామాబాద్, నవంబర్ 14( సూర్యా న్యూస్)యువకులు అందరూ నెహ్రూ గారి ఆశయాలను ఆలోచనలను తీసుకొని ముందుకు వెళ్లాలని దేశాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు.మంగళవారం భారతరత్న దేశ మొదటి ప్రధాని స్వర్గీయ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా కాంగ్రెస్ భవన్ నందు నిర్వహించారు. నిజామాబాద్ అర్బన్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ అలీ షబ్బీర్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఆయనతోపాటు పీసీసీ ఉపాధ్యక్షులు తాహిర్బిన్ హందాన్ ,నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశవేణు ,పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ ,మాజీ మేయర్ సంజయ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చినప్పుడు దేశంలో ప్రజలకు తినడానికి తిండి లేని సమయంలో జవహర్లాల్ నెహ్రూ దేశాన్ని అన్ని రంగాల్లో ముందుండే విధంగా ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారని ,దేశం ఈనాడు ప్రపంచ దేశాల సరసన నిలుస్తూ, ప్రపంచ దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేసే విధంగా ఎదిగింది అంటే అది కేవలం జవహర్లాల్ నెహ్రూ దీర్ఘ కాలికా సంస్కరణ వల్లనే సాధ్యమైందని ఆయన అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో కానీ ఉద్యమం తర్వాత గాని జవహర్లాల్ నెహ్రూ పాత్ర ఎంతో కీలకమైందని ఆయన అన్నారు. కానీ ఇప్పుడు ఉన్న మతతత్వ రాజకీయ పార్టీలు దేశాన్ని విచ్ఛిన్నం చేస్తున్నాయని, జవహర్లాల్ నెహ్రూ దేశ అభివృద్ధి కోసం తీసుకువచ్చిన సంస్థలను ఇప్పుడు ఉన్న బిజెపి ప్రభుత్వం అమ్మేస్తుందని ఆయన మండిపడ్డారు.నెహ్రూ, భారత ప్రణాళికా సంఘంన్ని నెలకొల్పి, 1951 లో మొదటి పంచ-వర్ష ప్రణాళికను రచించి, అందులో పారిశ్రామిక , వ్యవసాయ రంగాలలో ప్రభుత్వ పెట్టుబడులను పొందుపరిచారని ఆయన అన్నారు. కానీ ఇప్పుడున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి రంగాన్ని నిర్వీర్యం చేస్తూ కేవలం అవినీతి మాత్రమే చూసుకుంటున్నారని ఆయన అన్నారు.కావున యువకులు అందరూ నెహ్రూ గారి ఆశయాలను ఆలోచనలను తీసుకొని ముందుకు వెళ్లాలని దేశాభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఆకుల లలిత,వేణు రాజ్,రాజ నరేందర్ గౌడ్,సంతోష్, గడుగు రోహిత్,ఈసా, ఈజాజ్,చంద్రకళ,రేవతి,ఉష, విజయలక్ష్మి,మల్లైకా,రం బుపల్,పద్మ, మరియు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ ను విశ్వగురువుగా చేయడమే బీజేపీ లక్ష్యం



**- బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

కామారెడ్డి, నవంబర్ 14 , సూర్య :భారత్ ను విశ్వగురువుగా చేయడమే బీజేపీ లక్ష్యమని బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా మంగళవారంపాల్వంచ మండలం బండ రామేశ్వర పల్లి గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా బీజేపీ కామారెడ్డి అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని అన్నారు. అంతేకాకుండా కరోన లాంటి విపత్తును సమర్థవంతంగా ఎదుర్కొన్నది మోదీ సర్కారు అని కొనియాడారు. దేశ ప్రజలందరికి ఉచితంగా వ్యాక్సిన్ ఇవ్వడమే కాకుండా ప్రపంచ దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి భారత్ ఎదిగిందనీ గుర్తు చేశారు. బీజేపీ పాలనలో ప్రపంచం మొత్తం భారత్ వైపు చూస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు, గ్రామ యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నలందలో ఐఐటీ మెగా ఒలంపియాడ్ పరీక్ష



ఆర్మూర్, నవంబర్ 14 (సూర్య న్యూస్) ఆర్మూర్ నలంద హైస్కూల్లో మూడవ నుండి ఐదవ తరగతి వరకు.గ్లోబల్ ఒలింపియాడ్. ఆరవ తరగతి నుండీ ఫ్యాక్ట్ ఒలింపియాడ్.విద్యార్థులకు మంగళవారం మెగా ఒలంపియాడ్ పరీక్షను నిర్వహించమని పాఠశాల కరస్పాండెంట్ ప్రసాద్ తెలిపారు విద్యార్థులకు ప్రాథమిక స్థాయి నుండే మ్యాథ్స్, సైన్స్ మరియు రీజనింగ్ అంశాలలో శిక్షణను అందిస్తున్నామని, ఈ ఒలంపియాడ్ పరీక్షల ఫలితంగా భవిష్యత్తులో విద్యార్థులకు ఉన్నతమైన ఉద్యోగాలు సాధించడంలో ఈ అంశాలు ముఖ్యపాత్ర పోషిస్తాయని. ఈ ఆధునిక విద్యా విధానం అనేది పోటీతో కూడుకున్నదని ఈ పోటీ ప్రపంచంలో నలంద విద్యార్థులు అంతా ప్రథమ స్థానంలో నిలవాలని ఉద్దేశంతో మా విద్యార్థులకు మూడవ తరగతి నుండే ఐఐటీలో శిక్షణనిస్తూ మ్యాథ్స్,సైన్స్ రీజనింగ్ వంటి అంశాలలో ప్రత్యేక తరగతులు నిర్వహించి ఇలా పాఠశాల స్థాయి పరీక్ష లే కాక రాష్ట్రస్థాయిలో కూడా పరీక్షలు రాసేలా శిక్షణ అందిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ,సాగర్. వాసవీ, అక్షయ్. శిరీషా., హన్మండ్లు. అశోక్., సందీప్. ప్రవీణ్. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

కంటేశ్వర్ నవంబర్ 14 ( సూర్య న్యూస్ )ఆర్మూర్ పట్టణంలోని నారాయణ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజని కుమారి మాట్లాడుతూ..చాచా నెహ్రూ కి పిల్లలు అంటే చాలా ఇష్టం,కావున ఆయన పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. ఈ వేడుకల్లో పాఠశాల




యాజమాన్యం వారు నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఇవే కలలో ముఖ్య అతిథులుగా పాఠశాల ఏజీఎం శివాజీ,జోనల్ కోఆర్డినేటర్ నరేష్,కల్పన,అజీమా,డీన్. సందీప్,విపిఎస్ శైలజ,స్రవంతి, ఏవో నవీన్,పాఠశాల అధ్యాపక బృందం పాల్గొన్నారు.

### ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు



పిట్లం,నవంబర్14,(సూర్య మేజర్ న్యూస్) భారత మొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నెహ్రూ సేవలను గుర్తు చేసుకున్నారు.అలాగే బాలల దినోత్సవం సందర్భంగా పెన్నులు,పుస్తకాలు అందచేశారు.ఈ కార్యక్రమంలో నర్సగౌడ్,జొన్న శ్రీనివాస్ రెడ్డి,బాబా గౌడ్,బొడ్ల రాజు,సత్యం,గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### బోధన్ రూరల్ లో ప్రచారం నిర్వహించిన బిజెపి అభ్యర్థి మోహన్ రెడ్డి.







నిజామాబాద్, నవంబర్ 14 (సూర్య న్యూస్)అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా బోధన్ రూరల్ మండలంలోని బెల్లల్, ఎరాజ్ పల్లి గ్రామంలో నాలుగవ రోజు ప్రచారాన్ని ప్రారంభించిన బోధన్ నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి వడ్డి మోహన్ రెడ్డి . ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు నర్సింహా రెడ్డి ,బోధన్ అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ , రెంజల్ వైస్ ఎంపీపీ యోగేష్,బోధన్ రూరల్ మండల అధ్యక్షులు మనోహర్ ,మరియు శక్తి కేంద్రం ఇంచార్జ్,బూత్ అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు,కార్యకర్తలు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాల్కొండలో ముక్కోణపు పోరు...

### ఉద్గంట పోరులో విజయం ఎవరిని వారించునో...







భీమ్‌గల్ , నవంబర్ 14 (సూర్య న్యూస్)బాల్కొండ నియోజకవర్గంలో ముక్కోణపు పోరు కనిపిస్తుంది బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ప్రస్తుత మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ముత్యాల సునిల్ కుమార్, భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా ఏలేటి అన్నపూర్ణమ్మ పోటీ చేస్తున్నారు.ముగ్గురు అభ్యర్థులు ఈ ఎన్నికలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. మొత్తానికి జిల్లాలో అందరి కళ్ళు ఈ నియోజవర్గంపై ఉన్నది.ఈ ముగురు అభ్యర్థులు తమ విజయం కోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు.

**అభివృద్ధి, సంక్షేమం పథకాలు గెలిపిస్తాయిని మంత్రి ధీమా**

గత తొమ్మిది సంవత్సరాలుగా నియోజకవర్గంలో తను చేసిన అభివృద్ధి పనులు, ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు తనని గెలిపిస్తాయి అని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేస్తున్నారు.ఉమ్మడి రాష్ట్రంలో బాల్కొండ నియోజకవర్గం అభివృద్ధి నేచుకోలేదని తను వచ్చాక ప్రతి మండల కేంద్రంలోని సెంట్రల్ లైటింగ్ తో పాటు రోడ్లు , భీమ్‌గల్ మున్సిపాలిటీ గా మార్చి అభివృద్ధి చెయ్యడంతో పాటు, మరుముల్ల ప్రాంతాలకు కూడా డబుల్ రోడ్లు,నియోజకవర్గానికి వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం కృషి చెయ్యడంతో పాటు కప్పలవాగు పై చెక్ డ్యాం నిర్మాణం చెప్పటీ నీటి ఎద్దడి లేకుండా కృషి చేశానని ప్రచారంలో ప్రజలకు తెలియజేస్తున్నారు.మళ్ళీ అధికారం వస్తె ఏం చేస్తామో ప్రజలకు వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు.తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ యే శ్రీరామ రక్ష అంటూ ప్రజలకు వివరిస్తున్నారు. తను చేసిన అభివృద్ధి పనులు,ప్రభుత్వ సంక్షేమ పథకాలు గెలిపిస్తాయని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ధీమాతో ఉన్నారు.

**ప్రజలకి అందుబాటులో ఉండటం,ఆరు గ్యారంటీల పై బారోసాతో ముత్యాల సునిల్ కుమార్**

గత 2018 ఎన్నికల్లో బిఎస్పీ తరుపున పోటీ చేసి అధికార పార్టీకి దీటైన అభ్యర్థిగా ముత్యాల సునీల్ కుమార్ పేరు తెచ్చుకున్నారు. ఓటమి చెందిన మరుసటి రోజున నుండే ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటున్నారు,గత కొన్ని సంవత్సరాలుగా పేదవారికి, ఆరోగ్య పరిస్థితులు బాగాలేనివారికి, ఆర్థిక సహాయం చేస్తున్నారు, పేద విద్యార్థులకు లాప్ టాప్ లు అందజేశారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనుల్లో అవినీతి జరిగిందని, నాసిరకం పనులు చేస్తూ ప్రభుత్వం నిధులు దుర్వినియోగం చేస్తున్నారని ఎన్నికల ప్రచారంలో ప్రజలకు తెలియజేస్తున్నారు.అధికార పార్టీ నాయకులకు ప్రతిపక్షాల వైపు వెళ్లకుండా లక్షల రూపాయిలు ఇస్తున్నరాని పలు మీటింగులో ముత్యాల సునిల్ కుమార్ ఆరోపిస్తున్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారంటీ లు పక్కగా అమలు చేస్తామని అంటున్నారు. గత కొన్ని సంవత్సరాలాగా ప్రజలకి అందుబాటులో ఉండటం, ఆరు గ్యారంటీ పథకాలు ప్రజల్లో వెళ్ళడం, గత ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చి రెండవ స్థానంలో ఉండడం తనని గెలిపిస్తాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ముత్యాల సునీల్ కుమార్ గెలుపు పై ధీమాతో ఉన్నారు.

**డబుల్ ఇంజన్ సర్కార్ తో అభివృద్ధి సాధ్యం అంటున్న అన్నపూర్ణమ్మ**

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉందని ,రాష్ట్రంలో కూడా తమ ప్రభుత్వం వస్తె డబుల్ ఇంజన్ సర్కార్ తో మరింత అభివృద్ధి సాధ్యం అని అన్నపూర్ణమ్మ ప్రచార కార్యక్రమంలో అంటున్నారు.నిజానికి బాల్కొండ నియోజకవర్గ బిజెపి తరుపున ఏలేటి మల్లికార్జున్ రెడ్డి టికెట్ వస్తాదని అందరూ అనుకున్నారు.కానీ బిజెపి అధినాయకత్వం అనూహ్యంగా తన తల్లికి బిజెపి టికెట్ కేటాయించింది. గతంలో ఎమ్మెల్యే గా చేసిన అనుభవం తో పాటు మహిళ కావడంతో పార్టీకి లాభం చేకూరుతుందని బిజెపి భావించింది అని తెలుస్తుంది. నియోజకవర్గంలో భారీగా అవినీతి,అరాచకాలు జరిగాయి అని ప్రజలకు తెలియజేస్తూ, మహిళలను అక్కటుకుంటుంది.గతంలో తాను ఎమ్మెల్యే గా ఉన్నపుడు చేసిన పనులు ప్రజలకు తెలియజేస్తూ , నరేంద్ర మోదీ,కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న పథకాలు తో పాటు ,తాము గెలిస్తే ఏం చేస్తామో తెలియజేస్తూ ఎంపి అరవింద్ మద్దతుతో తను గెలుస్తానని ధీమా వ్యక్తం చేస్తున్నారు.

**క్షేత్రస్థాయిలో భిన్నంగా పరిస్థితులు**

నియోజకవర్గంలోని క్షేత్రస్థాయిలో పరిస్థితులు భిన్నంగా ఉన్నాయి. ముగ్గురు అభ్యర్థుల నామినేషన్ వేసేటప్పుడు భారీగా ర్యాలీ నిర్వహించారు.అందరికీ మహిళలు,యువకులు,నాయకులు ప్రజలు తండోపతండాలుగా వచ్చారు. కానీ వారి మద్దతు ఎటువైపు ఉన్నారో అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మహిళలు ఎటువైపు ఉన్నారో నాయకులకు కూడా అర్థం కావడం లేదంటే ఈ ఎన్నికలు ఎలా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. యువకులు , పెద్ద మనుషులు కూడా అందరి నాయకుల దగ్గరికి వెళ్తున్నారు , కలుస్తున్నారుఅందరికీ మీకే మా మద్దతు అని తెలియజేస్తున్నారు కానీ వారు అంతిమంగా ఎవరికి మద్దతు ఉంటారో నాయకులకు కూడా అర్థం కావడం లేదు, మరి ముఖ్యంగా ఈసారి మహిళ అభ్యర్థి పోటీలో ఉండటంతో ఎవరి ఓట్లు ఎవరు చిల్చుతారో, ఎవరి ఓటు బ్యాంక్ ఎవరు కొల్లకొడుతారో, ఎవరు గెలుస్తారో తెలియని పరిస్థితి. ప్రస్తుత పరిస్థితి చూస్తే మెజారిటీ ఏమోగానీ గెలిస్తే చాలు అనట్లు ఉంది. గెలుపు ఎవరిదో తేలాలంటే డిసెంబర్ 3 వరకు వేచిచూడాల్సిందే.

# తనిఖీ సిబ్బందికి సహకరించిన పోచారం





బాన్సువాడ టౌన్, నవంబర్ 14(సూర్య మేజర్‌న్యూస్): బాన్సువాడ భరోసా అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డి వాహనాలను మంగళవారం పోలీసులు తనిఖీ చేశారు. నియోజకవర్గంలోని నసురుల్లాబాద్ మండల కేంద్రం సమీపంలోని గండి వద్ద ఏర్పాటు చేసిన చెకింగ్ పాయింట్ వద్ద ఆయన వాహనాలను పోలీసులు తనిఖీ చేశారు. ఎన్నికల నిబంధన ప్రకారం వాహనాలను తనిఖీ చేయాలని కోరిన పోలీస్ సిబ్బందికి, మీ డ్యూటీ మీరు చేసుకోండి అని ఆయన వారికి సహకరించారు. పోచారం వాహనంతో పాటు వెంట ఉన్న ఇతర వాహనాలను కూడా పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీలకు సహకరించిన పోచారంకు పోలీస్ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు.

## బిజెపికి ఓటు..... ప్రగతికి మెట్లు.

## బిజెపి అభ్యర్థి సతీమణి వనజ.



బాన్సువాడ ప్రతినిధి, నవంబర్ 14(సూర్య మేజర్ న్యూస్): బిజెపికి ఓటు వేస్తే దేశం, రాష్ట్రం, నియోజకవర్గ ప్రగతి పథంలోకి దూసుకుపోతుందని, బాన్సువాడ బిజెపి అభ్యర్థి ఎండల లక్ష్మీనారాయణ సతీమణి వనజ అన్నారు. మంగళవారం ఆమె బాన్సువాడ పట్టణంలోని చైతన్య కాలనీ ,శాంతినగర్ కాలనీ లోబిజెపి అభ్యర్థి ఎండల తరఫున ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలతో మాట్లాడుతూ తన భర్త యెండలను భారీ మెజారిటీతో గెలిపించాలని, నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన పనిచేస్తారని ఆమె ఇంటింటికి తిరుగుతూ ఓటర్లకు వివరించారు. కమలం గుర్తుకు ఓటు వేసి, గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు ఐశ్వర్య, రేఖ, సరిత, అనిత ,తదితరులు పాల్గొన్నారు

## మీ కష్టాలలో పాలుపంచుకుని మీలో ఒకడిగా ఉంటా

## .. తోట లక్ష్మీకాంతరావు





నిజాంసాగర్, నవంబర్ 14(సూర్య మేజర్న్యూస్): మీ కష్టాలలో పాలుపంచుకుని మీలో ఒకడిగా ఉంటానని జుక్కల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోట లక్ష్మీకాంతరావు అన్నారు. జుక్కల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట లక్ష్మీకాంతారావు మంగళవారం నిజాంసాగర్ మండలంలోని తెల్గాపూర్, దూప్సింగ్తండా, గిర్నితాండ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ప్రజలు తోట లక్ష్మీకాంతారావుకి డప్పు చప్పుళ్లతో టపాకులు కాల్చి, మహిళలు ఆటపాటలతో మంగళ హారతులతో ఘన స్వాగతం పలికారు. దూప్ సింగ్ తండా యువ నాయకులు, పెద్దలు తోట లక్ష్మీ కాంతారావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా లక్ష్మీ కాంతారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, బీఆర్ఎస్ ప్రభుత్వంలో జుక్కల్ వెనుకబాటుతనానికి గురయ్యిందని, తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే జుక్కల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు.

# బ్రాహ్మణ కుటుంబలకు కరోనా సమయం లో ఆదుకున్నది దన్ పాల్ లక్ష్మి భాయ్ విట్టల్ గుప్తా ట్రస్ట్



### బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్ 14 (సుర్య న్యూస్) నగరం లోని వినాయక్ నగర్ లోని విజయలక్ష్మి గార్డెన్స్ లో బ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ అర్బన్ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఎన్నో సంవత్సరాలనుండి మా కుటుంబం బ్రాహ్మణ సమాజానికి దగ్గరగా ఉంది వారితో ఉన్న మా అనుబంధం చెప్పలేనిది మా గురువు కంఠం అయ్యగారు లేని లోటు బాధాకరం వారినీ నా చివరి శ్వాస వరకు మర్చిపోను వారు నాకు అన్నివిధాలుగా అండగా నిలబడ్డారు మీ సమస్యల ను త్వరలోనే పరిష్కరిస్తా ఈ రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణ సమాజానికి చేసింది ఏమి లేదు అన్నారు మీకు భారతీయ జనతా పార్టీ అండగా నిలబడుతుంది ఒక్క సారి నరేంద్ర మోదీ ప్రభుత్వం కి మద్దతు ఇచ్చి కమలం పువ్వు కు ఓటయాలని కోరారు ఈ కార్యక్రమం లో అధ్యక్షులు బాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పిట్టల సుభాష్ శర్మ కోశాధికారి బాష్యం కృషమ చారి, రవి జోషి, శ్రీహరి, జగదీష్ కులకర్ణి, చడమని రాజు మేఘనసుబెదార్, ఐలా పూర్ కిరణ్ కుమార్ బ్రాహ్మణ ప్రముఖులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డి గెలిస్తేనే కామారెడ్డి అభివృద్ధి మండల రైతు కిసాన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి...



రాజంపేట నవంబర్ 14 సూర్య న్యూస్ . కామారెడ్డి నియోజకవర్గము నుండి కాంగ్రెస్ అభ్యర్థి రేవంత్ రెడ్డి విజయం సాధిస్తే కామారెడ్డి నియోజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ మండల రైతు కిసాన్ అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని రాజంపేట కేంద్రంలో అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కొనసాగుతున్న అవినీతి పాలన అంతం కావాలని చెప్పారు. కామారెడ్డి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రేవంత్ రెడ్డి పోటీ చేస్తున్నట్లు తెలిపారు ఆయన గెలుపు కోసం కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేయడం జరుగుతుందన్నారు. రైతులకు ఒకేసారి రెండు లక్షల రుణమాఫీ చేసి ఆదుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ వైఫల్యాలను పార్టీ కార్యకర్తలు ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేయడం జరిగిందని గుర్తు చేశారు..

## తాను చేసిన అభివృద్దిని చూసి ఓటు వేయండి

బాన్సువాడ టౌన్, నవంబర్ 14(సూర్య మేజర్న్యూస్): బాన్సువాడ నియోజకవర్గంలో తాను చేసిన అభివృద్దిని చూసి ప్రజలు తనను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పోచారం శ్రీనివాస్రెడ్డి ఓటర్లను కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మంగళవారం వర్ని మండలం జాకోర, కూనీపూర్, వెంకటేశ్వర క్యాంప్, జలాల్ పూర్, సయ్యద్ పూర్ తాండా, పులి క్యాంప్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాన్సువాడ నియోజకవర్గ అభ్యున్నతికి తాను నిద్రలేని రాత్రులు గడిపానని, బాన్సువాడను జిల్లాలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చి దిద్దేందుకు తాను పడిన శ్రమను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికి అందేలా చర్యలు చేపట్టామని,




ప్రజలు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ది సంక్షేమాన్ని చూసి తనను ఆశీర్వదించాలని పోచారం కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన వెంట డాక్టర్ పోచారం రవీందర్ రెడ్డి, బద్యానాయక్, మండల, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పనుల్లో గ్రామ పంచాయతీ ట్రాక్టర్.. చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు..

### - ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్న గ్రామ సర్పంచ్ భర్త.

రుద్రూర్ : గ్రామాలలో ప్రజల ఆరోగ్య రక్షణతో పాటు– పారిశుద్ధంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ప్రతి వీధిలో ప్రతి ఇంటికి ట్రాక్టర్లు తరలించి నగరాలు, పట్టణాలలో మాదిరిగా గ్రామాలలో సైతం చెత్త సేకరణ జరుగుతుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ మంజూరు చేస్తే గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ట్రాక్టర్లను వినియోగించుకోకుండా సర్పంచ్లు తమ స్వంత ట్రాక్టర్లుగా వ్యవహరిస్తున్నారని మండలంలోని పలు గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. రుద్రూర్ మండలంలోని రాయకూర్ క్యాంప్ గ్రామ సర్పంచ్ భర్త గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను వరి ధాన్యం తరలింపుకు ఉపయోగిస్తున్నారని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామాలలో చెత్తను డంపింగ్కు తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం పంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను ప్రభుత్వం మంజూరు చేస్తే దానికి భిన్నంగా సర్పంచ్లు తమ వ్యవసాయ పనులకు, అదే విధంగా ప్రైవేట్ పనులకు వినియోగించుకొని



డబ్బులు పోగు చేస్తుంటున్నారని పలువురు వాపోతున్నారు. గ్రామాలలో ప్రజల ఆరోగ్య రక్షణతో పాటు– పారిశుద్ధంలో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ప్రముఖ పాత్ర పోషిస్తోంది. మరోవైపు పచ్చదనం, హరిత విప్లవం సాధించేందుకు నీటి ట్యాంకర్లు ఎంతగానో కృషి చేస్తున్నాయి. ప్రభుత్వం కల్పించిన వీటి సహకారంతో గ్రామాలు పురోభివృద్ధిలో వాటి పాత్ర కీలకంగా మారిందని చెప్పవచ్చు.ప్రతి వీధిలో ప్రతి ఇంటికి ట్రాక్టర్లు తరలించి నగరాలు, పట్టణాలలో మాదిరిగా గ్రామాలలో సైతం చెత్త సేకరణ జరుగుతుంది. మరోవైపు మొక్కల సంరక్షణకు వాటర్ నీటి ట్యాంకులతో నీరు పోస్తూ పచ్చదనాన్ని పెంపొందిస్తున్నారు. అయితే అందుకు భిన్నంగా కేంద్రంలో అవి సొంత పనులకు ఉపయోగిస్తుండడం.. దీనికి గ్రామ పంచాయతీ అధికారిని సహకరించడం కొసమెరుపు. ఇదిలా ఉంటే గ్రామాలలో చెత్త సహా మొక్కలకు నీరు పోయకుండా స్వయంగా సొంత పనులకు అనధికారికంగా ఎలా ఉపయోగిస్తారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఉన్నతాధికారులు ఏ మేర చర్యలు తీసుకుంటారు వేసి చూడాల్సిందే.

## కేసీఆర్, రేవంత్ రెడ్డి గెలిస్తే లోకల్ గా ఉండలేరు

### -కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి



కామారెడ్డి, నవంబర్ 13, సూర్య :కేసీఆర్, రేవంత్ రెడ్డి ఎవరు గెలిచినా లోకల్ గా ఉండరని కామారెడ్డి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కాటిపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. దోమకొండ, బిక్కనూర్ రాజంపేట, కామారెడ్డి మండలాల్లో మొదటి రోజు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రజలు పెద్దఎత్తున రమణారెడ్డికి హారతులు ఇచ్చి స్వాగతం పలికారు. ప్రచారంలో రమణారెడ్డి మాట్లాడుతూ.. తాను గెలిస్తే రైతుబంధు, పింఛన్లు రావని బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేయడాన్ని ప్రజలు నమ్మవద్దని కోరారు. ఎవరు గెలిచినా ప్రభుత్వ పథకాలు కొనసాగుతాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే ప్రతి పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా ఉందన్నారు. గృహలక్ష్మి, దళితబంధు, బిసిబంధు, మైనారిటీ బంధు పథకాలు వారి బంధువులకే వచ్చాయన్నారు. ఒకరేమో సీఎం, మరొకరేమో కాబోయే సీఎం అంటూ కామారెడ్డిలో పోటీకి వస్తున్నారని, వీళ్ళు గెలిస్తే ప్రజలకు అందుబాటులో ఉంటారా అని ప్రశ్నించారు. కేసీఆర్ గెలిస్తే ఆయనను కలవడానికి గ్రామాల్లో లోకల్ లీడర్ ను పట్టుకుని గంప గోవర్ధన్ వద్దకు వెళ్లాలని, అక్కడినుంచి కేసీఆర్ వద్దకు వెళ్లాల్సి వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి గెలిస్తే ముందుగా నయీమ్ ను కలవాలని, ఆయన ద్వారా షబ్బీర్ అలీని కలవాలని, ఆ తర్వాతే రేవంత్ రెడ్డిని కలవాల్సి వస్తుందని తెలిపారు. తాను గెలిస్తే మాత్రం లోకల్ గా ఉంటానని, ఏ సమయంలోనైనా అందుబాటులో ఉంటానని, తనను కలవడానికి ఎవరిని కలవాల్సి అవసరం ఉండదన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. గెలిస్తే గజ్వేల్ లో రైతుల భూములు లాక్కుని వారిని అడ్డా కూలీలుగా మార్చారని, రేపు కామారెడ్డిలో కేసీఆర్ గెలిస్తే రైతుల భూములు లాక్కుంటారన్నారు. సొంత ఆస్తులు అమ్మి 150 కోట్లతో ఉచిత విద్య, వైద్యం, రైతు కల్లాలు, రైతు సేవా కేంద్రాలు, ఉచిత ఉపాధి శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేస్తానన్నారు. తాను గెలిస్తే అవినీతి రహిత కామారెడ్డి ఎలా ఉంటుందో చూపిస్తానన్నారు. ప్రజలు తనను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు

## కాంగ్రెస్, బీజేపీ నుండి బిఆర్ఎస్ లో చేరికలు.

నిజామాబాద్ టౌన్,నవంబర్14(సూర్య న్యూస్)నిజామాబాదు రూరల్ నియోజకవర్గం లోని డిచ్పల్లి మండలం ఆరెపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు మంగళవారం ఆరెపల్లి సర్పంచ్ మల్లేష్, నూడా చైర్మన్, ఒలింపిక్ అధ్యక్షులు ఈగ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో రూరల్ ఎం ఎల్ ఏ బాజిరెడ్డి గోవర్ధన్ వారికీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా గ్రామ సర్పంచ్ మల్లేష్ మాట్లాడుతూ కెసిఆర్ యొక్క పథకాలు, అభివృద్ధి పనులకు అకర్షితులై పార్టీ లో చేరుతున్నట్లు తెలిపారు. ఈ చేరిక ల కార్యక్రమం లో నూడా చైర్మన్ ఈగ సంజీవ రెడ్డి, మెంట్రాస్ పల్లి సొసైటీ అధ్యక్షులు, మరియు డిచ్ పల్లి బి అర్ ఎస్ పార్టీ అధ్యక్షులు చింత శ్రీనివాసరెడ్డి,గ్రామానికి చేందిన జి. రాజు, కూన గంగారాం, గణేష్, రమేష్, బాబాయ్య, సాయన్న, గంగరాజు మరియు మహిళలు పార్టీ లో చేరిన వారిలో వున్నారు.

# ప్రజలారా ఆలోచించి ఓటేయండి...

**అభివృద్ధి మీ ముందే ఉంది...**

**శాంతికి మారు పేరు నిజామాబాద్ నగరం...**

**అంతర్జాతీయ కంపెనీల స్థాపనతో**

**మన యువతకు ఉపాధి..**

**మన ఐటి హబ్ లో సాఫ్ట్ వేర్ కంపెనీలు...**

**ఐటి హబ్ లో మన బిడ్డలకు ఉద్యోగాలు...**

**యువతకు ఉపాధి కల్పించడానికి**

**నిరంతరం జాబ్ మేళా...**



నిజామాబాద్,నవంబర్14 (సూర్య న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల 19 మరియు 20 వ డివిజన్ లలోని నీల కంట నగర్,విద్యుత్ నగర్,హౌసింగ్ బోర్డ్ కాలనీ, కురుమ కాలనీ, బ్యాంక్ కాలనీ మరియు క్రిస్టియన్ కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా బి.ఆర్.ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గణేష్ బిగాల మాట్లాడుతూ.నిజామాబాద్ నగరం శాంతి యుతంగా ఉంటేనే అభివృద్ధి సాధ్యం.శాంతి భద్రతల కు మొదటి ప్రాధాన్యత ని ఇస్తూ నిజామాబాద్ నగరాన్ని సేఫ్ సిటీ గా మార్చాము.నిజామాబాద్ నగరం లో అన్ని సదుపాయాలు ఉండటం వల్లే అంతర్జాతీయ కంపెనీలు నిజామాబాద్ లో పెట్టుబడులు పెట్టడానికి నిజామాబాద్ వస్తున్నాయి.ఒకప్పుడు సాఫ్ట్ వేర్ ఉద్యోగాలు కావాలంటే హైదరాబాద్, బెంగళూర్, పూణే వెళ్ళవలసి వచ్చేది.

ఐటి హాబ్ నిర్మాణంతో మన నిజామాబాద్ బిడ్డలు ఇక్కడే ఉద్యోగం చేసుకుంటూ సంతోషంగా ఉన్నారు.

అభివృద్ధి లో భాగంగా నిజామాబాద్ నగరం లో మినీ ట్యాంక్ బండ్ ని అద్భుతంగా నిర్మించాము.ఎల్లమ్మగుట్ట రైల్వే కమాన్ వద్ద నిర్మాణం చేసి ప్రజలకు ట్రాఫిక్ గోస నుండి విముక్తి కల్పించాము.చివరి మజిలీ గౌరవంగా సాగేందుకు అధునిక సదుపాయాలతో వైకుంఠదామలు నిర్మాణం చేసాము.మరోసారి నన్ను ఆశీర్వదిస్తే ప్రతి ఇంటికి 24 గంటలు మంచి నీరు అందిస్తాము.పతి ఇంటికి అండర్ గ్రౌండ్ డ్రైనేజి కనెక్షన్ ని ఉచితంగా ఇస్తాము.అన్న పూర్ణ పథకం కింద రేషన్ కార్డు కలిగిన వారికి సన్న బియ్యం ఇస్తాము.400 రూ.లకే వంట గ్యాస్ ని ఇస్తామని హామీ ఇస్తున్నాము.అభివృద్ధి, సంక్షేమ పాలనను కొనసాగించుటకొరకు మరోసారి కారు గుర్తుకి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి.ఈ కార్యక్రమంలో 19వ డివిజన్ బి.ఆర్.ఎస్ నాయకులు జగత్ రెడ్డి, జె.గంగమని, కొండవత్రి రాజేందర్,ఇరుమల శంకర్ 20 డివిజన్ మాజీ కార్పొరేటర్ గోపరి సుగుణ లక్ష్మణ్, నాయిని సుజన్, యెండల ప్రసాద్,వేముల భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాఎజెండా.....బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ

నిజామాబాద్, నవంబర్14(సూర్య న్యూస్) నిజామాబాదు నగరం లోని 36 వ డివిజన్ హమాలీవాడి లో లో బీజేపీ అభ్యర్థి దన్ పాల్ సూర్యనారాయణ ఇంటి ఇంటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్బంగా సూర్యనారాయణ మాట్లాడుతూ నగరం లో అభివృద్ధి ఎజెండా గా ముందుకు సాగుతున్నామని అన్నారు అవినీతి ప్రభుత్వం తో ప్రజలు ఇన్ని రోజులు ఎన్నో బాధలు చూశారాణి అన్నారు నగరం లో 9 సంవత్సరాల పాలనా లో ఎంతో మంది ఇబ్బంది పడ్డారని వారి కి అండగా నిలబడుతాను అని అన్నారు ఎక్కడి వేసిన గోంగడి అక్కడే ఉందని అన్నారు కేంద్రం లో మోదీ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాల ద్వారా ఎంతో మంది లబ్ది పొందరని అన్నారు 370 ఆర్టికల్ రద్దు, త్రిబుల్ తలాక్, అయోధ్య రామ మందిర నిర్మాణం ఇలాంటి ఎన్నో ప్రజల ముందుకు తీసుకొచ్చింది అన్నారు తెలంగాణ లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తే ఉచిత విద్య, వైద్యం పైన ప్రతేక్ష ద్రుష్టి పెడ్తామని అన్నారు నా సేవ కార్యక్రమాల తో ప్రజల కు ఎన్నో సంవత్సరాల నుంచి అందుబాటులో ఉంటాను అని అన్నారు బీజేపీ లో ప్రతి కార్యకర్త కు అండగా ఉంటానని



అన్నారు ఈ కార్యక్రమం లో స్థానిక కార్పొరేటర్ మాస్టర్ శంకర్, అసెంబ్లీ కో కన్వీనర్ నారాయణ యాదవ్, ఫ్లోర్ లీడర్ గోపిడి స్రవంతి రెడ్డి,కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక,మల్లేష్ యాదవ్, శ్రీనివాస్, మురళి, బీజేపీ నాయకులు డివిజన్ వాసులు పాల్గొన్నారు

## 43వ డివిజన్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మహేష్ బిగాల.



నిజాంబాద్ టౌన్ ,నవంబర్ 14( సూర్యా న్యూస్)బి.ఆర్.ఎస్ పార్టీ ఎన్. ఆర్.ఐ గ్లోబల్ కో ఆర్డినేటర్ శ్రీ మహేష్ బిగాల 43వ డివిజన్ ల లోని హమాల్ వాడి,సుభాష్ నగర్ పాముల బస్తిలలో, ఇంటింటికీ తిరుగుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకి ఓటు వేసి బి.ఆర్.ఎస్ పార్టీ గణేష్ బిగాల ని గెలిపించి అభివృద్ధి సంక్షేమాన్ని కొనసాగించాలని ప్రజలను కోరారు.

ఈ కార్యక్రమంలో నగర మేయర్ శ్రీమతి దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం,విశాలిని రెడ్డి,ఎర్రం గంగధర్, బొబ్బిలి మురళి,%=ా% నర్సింహ,కొండపాక రాజేష్, పాల్గొన్నారు.